# పంచగ్రంథము

మూడవ పాఠము

## పరదైసును పోగొట్టుకొనుట మరియు పొందుకొనుట

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్ఠింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం ........ 1
సాహిత్య నిర్మాణము ........ 2
**సమీక్ష** ........ **2**
తోటలో ........ 2
పరిస్థితి మెరుగుపరచబడుట ........ 2
పరిస్థితి శపించబడుట ........ 3
తోట నుండి వెలుపలకు ........ 3
**పొందిక** ........ **3**
ఆరంభము మరియు ముగింపు ........ 4
మధ్య భాగములు ........ 5
వాస్తవిక అర్థము ........ 6
**తోట** ........ **7**
గుర్తింపు ........ 7
పరిశుద్ధత ........ 9
**స్వామిభక్తి** ........ **12**
ఏదెనులో ........ 12
కనానులో ........ 13
**పరిణామాలు** ........ **15**
మరణము ........ 15
బాధ ........ 16
బహిష్కరణ ........ 17
ఆధునిక అనువర్తన ........ 18
**ఆరంభము** ........ **19**
పౌలు ........ 19
మత్తయి ........ 20
**కొనసాగింపు** ........ **22**
పౌలు ........ 22
యాకోబు ........ 22
**సమాప్తి** ........ **23**
రోమా పత్రిక ........ 23
ప్రకటన ........ 24
ముగింపు ........ 25

# ఉపోద్ఘాతం

ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయములో ఏదో ఒక దానిని పోగొట్టుకుంటారు అని నేననుకుంటాను. అది ఒక పుస్తకము కావచ్చు. అది మీ ఇంటి తాళపుచెవి కావచ్చు. మీ విషయం నాకు తెలియదుగాని, నేను మాత్రం అలాంటిది ఏదైనా పోగొట్టుకుంటే మొట్టమొదటిగా నేను చేసిన పనులన్నీటిని ఒక్కొక్కటిగా జ్ఞాపకము చేసుకుంటాను . కనీసం నా మనస్సులోనైనా, నేను పోగొట్టుకున్నదానిని ఎక్కడ పెట్టానో జ్ఞాపకముంచుకొనుటకు ఒకొక్క విషయమును జ్ఞాపకము చేసుకుంటాను. తరువాత, ఒకసారి నేను చేసిన పనులన్నీ జ్ఞాపకము చేసుకున్న తరువాత, నేను చేసిన తప్పిదమును సరిచేస్తాను. తాళపుచెవిని బల్ల మీద అది ఉండవలసిన స్థలములో పెడతాను, మరియు పుస్తకమును అలమరలో పెడతాను. నేను చేసిన దానిని జ్ఞాపకము చేసుకొని దానిని సరిచేయుట, నేను పోగొట్టుకొనిన దానిని కనుగొనుటకు నాకు తెలిసిన ఉత్తమమైన మార్గమై ఉన్నది.

ఇప్పుడు, ఈ పాఠమునకు "పరదైసును పోగొట్టుకొనుట మరియు పొందుకొనుట" అని పేరు పెట్టాము, మరియు మన దృష్టిని ఆదికాండము 2:4-3:24లో ఉన్న, ఏదెను తోటలో ఆదాము హవ్వలు చేసిన పాపము యొక్క వృత్తాంతము మీద కేంద్రీకరించుదాము. ఏదెను తోటలో ఆదాము హవ్వలు తీసుకున్న అడుగులను కనుగొని వాటిని సరిచేయునట్లు ఇశ్రాయేలును ప్రోత్సహించుటకు మోషే ఆదాము హవ్వలు పరదైసును పోగొట్టుకొనుటను గూర్చి వ్రాశాడని మనము చూడబోవుచున్నాము. ఈ వృత్తాంతము నుండి నేర్చుకొనుట ద్వారా మాత్రమే ఇశ్రాయేలు పరదైసును తిరిగిపొందుకొనుటకు నిరీక్షించినట్లు, ఇశ్రాయేలుకు మోషే ఇచ్చిన ప్రోత్సాహము నేటి కొరకు దేవుడు మనకు ఇచ్చుచున్న సందేశము కూడా అయ్యున్నది అని మనము చూడబోవుచున్నాము. ఆదాము హవ్వల అడుగలలోనికి తిరిగి వెళ్లుట ద్వారా, నేటి క్రైస్తవులు కూడా పరదైసును పొందుకోవచ్చు. ఆదికాండము 2 మరియు 3 అధ్యాయముల యొక్క పరిశీలన మూడు భాగములుగా విభజించబడుతుంది: మొదటిగా, ఈ వాక్య భాగము యొక్క సాహిత్య నిర్మాణమును చూద్దాము. రెండవదిగా, ఇశ్రాయేలు ప్రజలకు మోషే దీనిని ఎందుకు వ్రాశాడో వివేచించుటకు ఈ అధ్యాయముల యొక్క వాస్తవిక అర్థము మీద దృష్టిపెడదాము. మరియు మూడవదిగా, మన జీవితములో ఈ వాక్యభాగమును సరియైన విధముగా ఉపయోగించుకొనునట్లు క్రొత్త నిబంధన మనలను ఏ విధంగా నడిపిస్తుంది అని అడుగుచు ఆధునిక అనువర్తనను చూద్దాము. మన వాక్య భాగము యొక్క సాహిత్య నిర్మాణముతో ఆరంభించుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# సాహిత్య నిర్మాణము

ఆదికాండము 2-3 ఒక విశాలమైన వాక్యభాగమైయుండి అనేక అంశములను ప్రస్తావించుచున్నప్పటికీ, వాస్తవానికి అది ఒక ఐక్య కథనమును అందిస్తుంది. ఈ వాక్య భాగమును సరిగా అర్థము చేసుకొనుటకు, ఈ రెండు అధ్యాయములను ఒకే సాహిత్య ఐక్యతగా చూడవలసియున్నది. ఆదికాండము 2-3లోని సాహిత్య నిర్మాణమును గూర్చి మనము రెండు ముఖ్యాంశములలో పరీక్షించుదాము: మొదటిగా, ఈ వాక్య భాగములోని ముఖ్య భాగములను సమీక్ష చేద్దాము; మరియు రెండవదిగా, ఇశ్రాయేలునకు మోషే సెలవిచ్చిన సందేశము యొక్క ముఖ్య విషయమును అర్థము చేసుకొనుటకు, ఈ భాగములలో ఉన్న ప్రాముఖ్యమైన సౌష్టవాలను చూద్దాము. ఆదికాండము 2-3 అధ్యాయముల సాహిత్య నిర్మాణము యొక్క సమీక్షను పరిశీలించుటతో ఆరంభిద్దాము.

## సమీక్ష

2:4 యొక్క మొదటి భాగంలో కనిపించు క్లుప్త శీర్షిక కాకుండా, ఈ రెండు అధ్యాయములు నాలుగు ముఖ్య భాగములుగా విభాగించబడినవి, మరియు అంశములు, పాత్రల యొక్క మార్పుల ద్వారా ప్రాధమికముగా ఈ నాలుగు ముఖ్య భాగములు సూచించబడినవి. ఈ నాలుగు దశలను పరిశీలన చేస్తూ వాటిలోని ముఖ్యాంశములను మనము క్రోడీకరించాలి.

### తోటలో

మన వృత్తాంతములోని మొదటి నాటకీయమైన అడుగు 2:4-17లో కనిపిస్తుంది, ఈ వచనములు ఏదెను తోట యొక్క పరితోదర్శనముతో ఆరంభమవుతాయి, మరియు ఈ వాక్య భాగము మనకు తెలియజేయుచున్నట్లు, తోట అంతా కూడా ఆదాము నివసించుటకు మరియు పని చేయుటకు ఇవ్వబడిన దివ్యమైన స్థలమైయుండెను. తరువాత ఈ భాగము యొక్క దృష్టి ఆదాము యొక్క సృష్టి మరియు తోటలో పని చేయుటకు అతనికి ఇవ్వబడిన ఆజ్ఞ మీదికి మళ్లుతుంది. దేవుని కృప ద్వారా ఆదాముకు గొప్ప ధన్యత ఇవ్వబడినది. అతడు దేవుని తరుపున తోటను కాయువానిగా నియమించబడెను.

### పరిస్థితి మెరుగుపరచబడుట

మన కథనము యొక్క రెండవ దశ 2:18-25 మీద దృష్టి పెడుతుంది, దీనిని మనము మానవాళి యొక్క "పరిస్థితి మెరుగుపరచబడుట" అని పిలుద్దాము. ఈ భాగములో దేవుడు ఆదాము జీవితమునకు మరింత గొప్ప ఆశీర్వాదమును జోడించాడు. ఈ భాగము 2:18లో పరిచయం చేయబడిన క్రొత్త సమస్యతో ఆరంభమవుతుంది. అక్కడ, దేవుడు ఆదాము వైపుకు చూచి ఇలా సెలవిచ్చాడు:

> నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు. వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను (ఆది. 2:18)

దేవుడు ఈ సమస్యను ఎలా పరిష్కరించాడో 2:18-25లోని మిగిలిన భాగము నివేదిస్తుంది. ఆదాము సహాయము కొరకు జంతువులలో వెతికాడు, కాని తుదకు దేవుడు స్త్రీని చేసి ఆమెను ఆదాము యొద్దకు తెచ్చాడు. ఈ విధంగా, ఆదాము హవ్వల కొరకు దేవుడు చేసిన అద్భుతమైన సృష్టిని ఆయన మరింత మెరుగుపరచాడు.

### పరిస్థితి శపించబడుట

మన కథనము యొక్క మూడవ దశ 3:1-21 అయ్యున్నది, దీనిని మనము మానవాళి యొక్క "శపించబడిన స్థితి" అని పిలుద్దాము. ఒక క్రొత్త అంశము మరియు పాత్ర అయిన శోధించు సర్పము యొక్క పరిచయముతో 3:1లో ఈ వృత్తాంతము ఆరంభమవుతుంది. ఇది మొదలుకొని, 3:1-21 సర్పము శోధించుట మరియు ఆ శోధనకు కలిగిన పరిణామములను గూర్చి మాట్లాడుతుంది. ఆదాము హవ్వలు సర్పము యొక్క శోధనకు లొంగిపోయి నిషిద్ధమైన వృక్ష ఫలమును తిని దైవిక శాపములను పొందుకున్నారు.

### తోట నుండి వెలుపలకు

ఈ వాక్య భాగము యొక్క నిర్మాణములోని నాల్గవ మూలకము 3:22-24, దీనికి మనము మానవాళి "తోట నుండి వెలుపలకు" త్రోయబడుట అను శీర్షికనిచ్చాము. ఈ భాగములో అంశము మరొక ప్రాముఖ్యమైన మలుపును తీసుకుంటుంది. ఇక్కడ దేవుడు జీవ వృక్షము యొక్క సమస్యను గూర్చి మాట్లాడుట మనము చూస్తాము. 3:22-23లో మనము ఈ మాటలను చదువుతాము.

> ఆదాము ... ఒక వేళ తన చెయ్యి చాచి జీవ వృక్షఫలమును కూడ తీసికొని తిని నిరంతరము జీవించునేమో అని ... తోటలో నుండి పంపివేసెను (ఆది. 3:22-23).

ఆదాము ఈ వృక్షఫలమును తిను సమస్యను పరిష్కరించుటకు, దేవుడు ఆదామును తోటలో నుండి వెలుపలకు త్రోసివేసి, ఏదెను యొక్క ద్వారములను కాయుటకు కెరూబులను అగ్ని ఖడ్గములను కావలి ఉంచాడు. అప్పటి నుండి, దేవుడు సూటిగా జోక్యం చేసుకొనుట మినహా మానవులు ఏదెను తోటలోనికి ప్రవేశించుటకు అనుమతి లేకుండా పోయింది.

## పొందిక

ఈ వాక్య భాగము యొక్క నాలుగు ముఖ్యమైన విభాగములను దృష్టిలో ఉంచుకొని, ఈ వాక్య భాగము కనుపరచు నాటకీయమైన పొందికను చూచుటకు ఆదికాండము 2-3లను మరింత దగ్గరగా పరిశీలన చేద్దాము. ఈ విభాగములలో వేర్వేరు మూలకములను దగ్గరగా కూర్చుట ద్వారా, ఈ కథనము యొక్క ముఖ్య విషయములను మోషే బయలుపరచాడు. ఈ కథనము యొక్క పొందికలను విశదీకరించుటకు, మన కథనము యొక్క ఆరంభము మరియు ముగింపు మధ్య ఉన్న సమతుల్యతను మొదట చూద్దాము, తరువాత వృత్తాంతము యొక్క రెండు మధ్య భాగములలో ఉన్న పొందికను చూద్దాము. ఈ వాక్య భాగము యొక్క ఆరంభమును మరియు ముగింపును మొదట చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఆరంభము మరియు ముగింపు

మనము చూడబోవుచున్నట్లు, కనీసం మూడు ముఖ్యమైన విధములుగా ఆదికాండము 2:4-17 మరియు 3:22-24 సంపూర్ణమైన వ్యత్యాసము కలిగియున్నాయి.

మొదటి వ్యత్యాసము స్థానమును గూర్చినది. 2:7లో దేవుడు ఆదామును పరదైసు తోటలో ఉంచుటతో వృత్తాంతము ఆరంభమవుతుంది. దైవిక ఆశీర్వాదములతో నిండియున్న స్థలములో ఆదాము నివసించాడు మరియు పని చేశాడు; అద్భుతమైన చెట్లుచేమలు, జీవమునిచ్చు నీరు, అమూల్యమైన లోహములు మరియు రాళ్లు ప్రతి వైపు అతనిని కమ్మియుండినవి. భిన్నముగా, ఆదాము హవ్వలను దేవుడు తోట నుండి తోలివేయుటతో కథనము 3:24లో ముగుస్తుంది. భూమి మీద మానవులు నివసించుటకు అత్యంత నివాసయోగ్యమైన స్థానము ఏదెను తోట అయ్యుండెను అని ఈ భౌగోళిక వ్యత్యాసము స్పష్టము చేస్తుంది.

ప్రతి భాగములో కనిపించు రెండవ వ్యత్యాసము తోటలోని విశేషమైన చెట్లను గూర్చినది. 2:4-17 రెండు వృక్షములను గూర్చి అనగా జీవ వృక్షము మరియు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షములను గూర్చి ప్రస్తావిస్తున్నప్పటికీ, 2:17కు చేరుకునే సరికి ధ్యాస ఒకే వృక్షము వైపుకు, అనగా జ్ఞాన వృక్షము వైపుకు మళ్లుతుంది. మానవులకు మంచితనము మరియు పాపములను గూర్చి అనుభవ జ్ఞానమునిచ్చు శక్తి ఈ వృక్షమునకు ఉండెను. వారు మునుపెన్నడూ చూడని విషయములను చూచుటకు మానవుల కన్నులను తెరచే శక్తి దీనికి ఉండెను.

వ్యత్యాసముగా, 3:22-24లోని కథనము ముగిసేసరికి, దేవుడు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును గూర్చి పట్టించుకొనుట మాని, జీవ వృక్షమును గూర్చి మాత్రమే ఆలోచన చేయుచున్నాడు. మానవులకు నిత్య జీవమునిచ్చు శక్తి ఈ వృక్షమునకు ఉన్నది. అయితే దేవుడు ఆదామును వెళ్లగొట్టి ఆ వృక్షమును సమీపించకుండా చేశాడు. మానవాళికి ఒకప్పుడు తోటలోనికి వెళ్లుటకు, మరియు దానిలోని ఆశీర్వాదములన్నీ అనుభవించుటకు ఉండిన అనుమతి మరలా దేవుడు అనుమతించు వరకు తీసివేయబడింది అని ఈ వ్యత్యాసము తెలియజేస్తుంది.

మన కథనము యొక్క ఆరంభము మరియు ముగింపులో ఉన్న మూడవ వ్యత్యాసము మానవాళికి ఇవ్వబడిన ఆజ్ఞ అయ్యున్నది. ఏ బాధ మరియు ఏ ఇబ్బంది లేకుండా తోటలో దీవెనకరమైన పనిని చేయమని దేవుడు ఆదాముకు ఆజ్ఞ ఇచ్చినట్లు 2:15లో ఉన్న మొదటి దశ నివేదిస్తుంది. కాని 3:23లో దేవుడు ఆదాము హవ్వలను తోటలో నుండి వెళ్లగొట్టి తోట వెలుపల కఠినమైన పరిశ్రమ చేయునట్లు శపించాడు. ఈ వ్యత్యాసము వృత్తాంతమును గూర్చి ఒక ప్రాముఖ్యమైన దృష్టికోణమును కూడా అందిస్తుంది. ఏదెనులో మానవులు జీవితములోని అద్భుతమును మాత్రమే కోల్పోలేదు గాని, తోట వెలుపల జీవించినంత కాలము కఠిన పరిశ్రమ చేయునట్లు మనము శపించబడ్డాము.

ఆదికాండము 2-3అధ్యాయముల యొక్క ఆరంభము మరియు ముగింపు భాగముల మధ్య ఉన్న ఈ మూడు వ్యత్యాసములు ఈ కథనము యొక్క అత్యంత ప్రాముఖ్యమైన అంశములలో కొన్నిటి వైపుకు మన దృష్టిని ఆకర్షితాయి. ప్రాచీన కాలములలో మానవ పరిస్థితిలో జరిగిన ఒక పెద్ద మార్పును గూర్చి మోషే వ్రాస్తున్నాడు. మానవులు ఈ తోటలో నివసించాలని దేవుడు వాస్తవముగా నిర్ణయించాడుగాని, ఆదాము హవ్వల పాపము వారికి కష్టమును సమస్యను కొనితెచ్చి, నిత్య

జీవమునిచ్చు వృక్షము నుండి వారిని వేరు చేసింది. ఇప్పుడు, మనము చూడబోవుచున్నట్లు, ఈ వ్యత్యాసముల గుంపు వాగ్దాన దేశములోనికి మోషే వారిని నడిపించుచుండగా ఇశ్రాయేలీయులు ఎదుర్కొను పరిస్థితితో సూటిగా మాట్లాడింది. ఐగుప్తు బానిసత్వములోని క్రూరత్వమును అనుభవించుచుండగా ఇశ్రాయేలీయులు ఏదెను నుండి దూరముగా ఉండిరి. ఏదెనులో దేవుడు అందించిన ఆశీర్వాదములను వారు తిరిగి పొందవలసిన అవసరము ఉండినది.

## మధ్య భాగములు

వృత్తాంతము యొక్క బాహ్య భాగములలోని వ్యత్యాసముగల సొష్టవాలను మనస్సులో ఉంచుకొని, మన దృష్టిని వృత్తాంతము యొక్క మధ్య భాగములైన 2:18-25 మరియు 3:1-21 వైపుకు మళ్లించవలసియున్నది. ఈ రెండు అంతర్గత దశలు ఆరంభము మరియు ముగింపు మధ్య ఉన్న ఖాళీని పూరించి కనీసం మూడు మార్గములలో వాటి సొంత వ్యత్యాసము గల సొష్టవాల గుంపును రూపొందిస్తాయి. ఒక వ్యత్యాసము దేవునితో మానవాళి యొక్క అనుబంధము మీద దృష్టిపెడుతుంది. రెండవ దశలో ఆదాము మరియు దేవుని మధ్య ఉన్న శ్రావ్యమైన అనుబంధమును మనము చూస్తాము. 2:18లో దేవుడు ఆదాము పట్ల చింతను కనుపరచి ఆదాము కొరకు ఒక సాటియైన సహాయముగా హవ్వను ఇచ్చాడు. ఇక్కడ దేవుడు మరియు మానవాళి అన్యోన్యతతోను సమాధానముతోను ఉన్న చిత్రమును మనము చూస్తాము. అయినను, కథనములోని మూడవ భాగములో దేవునికి మానవాళికి మధ్య ఉన్న ఆరంభ శ్రావ్యతకు బదులుగా వైరస్యమును మనము చూస్తాము. ఆదాము హవ్వలు దేవుని ఆజ్ఞకు అవిధేయత చూపారు, మరియు 3:8లో దేవుని నుండి దాగుకున్నారు, మరియు దేవుడు ఆదాము హవ్వలతో కోపముగా మాట్లాడాడు.

మానవ అనుబంధములలో రెండవ వ్యత్యాసము కూడా కనిపిస్తుంది. 2:18-25 యొక్క రెండవ దశలో, ఆదాము హవ్వలు పరిపూర్ణమైన పరమానందము కలిగియుండిరి. హవ్వ తన "యెముకలలో ఒక యెముక, మాంసములో మాంసము" అని పలుకుతు 2:23లో ఆదాము బైబిలులోని మొదటి ప్రేమ కావ్యమును పాడాడు, మరియు వారు దిగంబరులుగాను ఎలాంటి బిడియము లేక కలసి జీవించారు. అయితే వ్యత్యాసముగా, 3:16లో దేవుడు ఈ అనుబంధము మీద శాపమును ప్రకటించి, స్త్రీ పురుషుల మధ్య కలహము కొనసాగుతుంది అని ప్రకటించాడు. స్త్రీ తన భర్త పట్ల వాంఛకలిగియుంటుంది, మరియు అతడు ఆమెను ఏలతాడు. ఆదాము హవ్వలు చేసిన పాపము దేవునితో వారి అనుబంధమునకు మాత్రమే భంగము కలిగించలేదుగాని, ఒకరితో ఒకరు కలిగియుండిన అనుబంధము మీద కూడా ప్రభావము చూపిందని ఈ మాటలు బయలుపరుస్తాయి. మరియు ఇది మొదలుకొని, మానవ అనుబంధములలో కష్టములు సంఘర్షణ ఆరంభమయ్యాయి.

మూడవ వ్యత్యాసము మానవాళి మరియు దుష్టత్వము మధ్య ఉన్న అనుబంధములో కనిపిస్తుంది. రెండవ దశలో, వృత్తాంతములో దుష్టత్వము ఉండదు. ఆదాము హవ్వలు సంపూర్ణముగా నిష్కళంకులై దుష్టత్వము యొక్క అధికారము నుండి దూరముగా ఉండిరి. కాని మూడవ భాగమునకు, మానవాళి సర్పము యొక్క కుయుక్తికి పతనమై దుష్టత్వముతో సుదీర్ఘమైన సంఘర్షణను

అనుభవించుట ఆరంభించింది. హవ్వ సంతతి ఒక దినమున సర్పమును జయిస్తుంది అని 3:15లో దేవుడు వాగ్దానము చేశాడు, కాని ఆదాము హవ్వలకు త్వరిత ఉపసమనము మాత్రము ఇవ్వబడలేదు.

వృత్తాంతములోని రెండవ మరియు మూడవ భాగముల మధ్య ఉన్న ఈ వ్యత్యాసములు మోషే ఈ కథనమును వ్రాయుచుండగా కలిగియుండిన కొన్ని ఆందోళనలను చూచుటలో మనకు సహాయపడతాయి. ఇశ్రాయేలు అనుభవమునకు అనుసంధానముగా ఉండు విధముగా మోషే ఆదాము హవ్వలను గూర్చి వ్రాశాడు. పాపము ఇశ్రాయేలు జీవితములో విధ్వంసమును సృష్టించుట కొనసాగించింది. అది దేవునితో మరియు తోటివారితో ప్రజల యొక్క అనుబంధములను పాడుచేసింది, అంతేగాక, వారు అనుదినము ఎదుర్కొనుచున్న కష్టములు, ఆదాము హవ్వల వలెనె, దేవుడు తన ప్రజలకు దుష్టత్వము మీద అంతిమ జయమును అనుగ్రహించు సమయం వరకు వేచియుండాలని మోషేకు మరియు ఇశ్రాయేలుకు జ్ఞాపకం చేశాయి.

ఈ భాగము యొక్క సాహిత్య నిర్మాణమును మనస్సులో ఉంచుకొని, ఈ వాక్య భాగము యొక్క వాస్తవిక అర్థమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము. దేవుని తోటలో నుండి మానవాళి యొక్క బహిష్కారమును గూర్చిన ఈ కథనమును మోషే ఎందుకు వ్రాశాడు? ఇశ్రాయేలు దేశమును వాగ్దాన దేశము వైపుకు నడిపించుచుండగా అతడు వారికి ఎలాంటి సందేశము అందించగోరాడు?

## వాస్తవిక అర్థము

ఇప్పుడు, ఖచ్చితముగా, మౌలిక స్థాయిలో, తాను నాయకత్వము వహించుచున్న ఇశ్రాయేలీయులకు కొన్ని సాధారణ వేదాంతశాస్త్ర అంశములను బోధించుటకు మోషే ఈ కథనమును వ్రాశాడు. లోకములో పాపము యొక్క ఆరంభము, స్వభావము మరియు పరిణామములను గూర్చి అతడు వారికి చాలా సంగతులను తెలిపాడు. మరియు ఇవి చాలా ప్రాముఖ్యమైన అంశములు. అయినను, మనము మునుపటి పాఠంలో చూసినట్లు, ఇలాంటి సాధారణ చారిత్రిక మరియు వేదాంత విషయములను తెలియజేయుటకు మాత్రమే మోషే ఈ ప్రాచీన చరిత్రను వ్రాయలేదు. బదులుగా, అనేక ఇతర పురాతన రచయితల వలె, ప్రస్తుత మతపరమైన మరియు సామాజిక కార్యక్రమములను గూర్చి, ఈ సందర్భములో, ఐగుప్తును విడచి కనానుకు వెళ్లుటను గూర్చి ప్రజలకు కొన్ని ఆచరణాత్మక హెచ్చరికలను ఇచ్చుటకు మోషే ప్రాచీన చరిత్రను వ్రాశాడు.

ప్రాచీన ఏదెను తోటను ఇశ్రాయేలు కనానును స్వాధీనపరచుకొనుటతో మోషే ఎలా అనుసంధానపరచాడో చూచుటకు, ఈ వృత్తాంతములోని మూడు మూలకములను మనము చూద్దాము: మొదటిగా, మోషే ఏదెను తోటను వర్ణించిన విధానం; రెండవదిగా, ఆదాము హవ్వల యొద్ద నుండి ఆశించిన స్వామిభక్తి మీద అతడు దృష్టిపెట్టుట; మరియు మూడవదిగా, ఆదాము హవ్వలకు ఇవ్వబడిన శాపములను అతడు వర్ణించిన విధానం. మొదటిగా మోషే ఏదెను తోటను వర్ణించిన విధానమును చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# తోట

మోషే తోటను వర్ణించిన విధానం ఎంత క్లిష్టమైనదిగా ఉందంటే, ఏదెనును గూర్చి మనము కలిగియున్న అనేక ఆధునిక ప్రశ్నలకు జవాబులు కనుగొనుట సాధ్యము కాదు. అయినను, మోషే వర్ణనలోని ముఖ్య అంశములను మనము అర్థము చేసుకొనుట సాధ్యమవుతుంది. మనము చూడబోవుచున్నట్లుగా, ఏదెనును వాగ్దాన భూమితో గుర్తించు విధముగా మోషే ఏదెను తోటను వర్ణించాడు. మోషే దృష్టికోణంలో, తన దినమందు తాను ఇశ్రాయేలును నడిపించుచున్న భూమి ఏదెను అని పిలువబడిన ప్రాచీన స్థలము వాస్తవముగా ఉండిన స్థలమైయుండెను.

ఇశ్రాయేలు కనానును ఏదెను వనముతో అనుబంధపరచుకోవాలని మోషే కోరినట్లు ఆదికాండము 2-3 అధ్యాయములలోని అనేక విషయములు స్పష్టము చేస్తాయి, కాని అతని కథనములోని రెండు లక్షణములు విశేషముగా ప్రాముఖ్యమైయున్నవి: మొదటిది, ఏదెను యొక్క గుర్తింపు; మరియు రెండవది, ఏదెను యొక్క పరిశుద్ధత. మొదటిగా ఏదెను యొక్క గుర్తింపును చూద్దాము.

## గుర్తింపు

ఆది. 2:10-14లో మనము ఈ మాటలను చదువుతాము:

> మరియు ఆ తోటను తడుపుటకు ఏదెనులోనుండి ఒక నది బయలుదేరి అక్కడ నుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను. మొదటిదాని పేరు పీషోను; అది హవీలా దేశమంతటి చుట్టు పారుచున్నది; అక్కడ బంగారమున్నది. ... రెండవ నది పేరు గీహోను; అది కూషు దేశమంతటి చుట్టు పారుచున్నది. మూడవ నది పేరు హిద్దెకెలు; అది అష్షూరు తూర్పు వైపున పారుచున్నది. నాలుగవ నది యూఫ్రటీసు (ఆది. 2:10-14)

ఏదెనులో నుండి ఒక నది ప్రవహించి, అది నాలుగు శాఖలుగా చీలిపోయింది అని మోషే వ్రాశాడు. ఈ శాఖల పేర్లు పీషోను, గీహోను, హిద్దెకెలు మరియు యూఫ్రటీసు నదులు. ఏదెనులోని ఒక ముఖ్య నది ఈ నాలుగు నదులకు నీరును అందిస్తుంది. అది వాటికి ముఖ్యమైన నిధిగా ఉండినది.

ఇప్పుడు, ఇక్కడ మనము మోషే వర్ణనను విశదీకరించుచుండగా, లోకము యొక్క ఆరంభము నుండి మన గోళము యొక్క చరిత్రలో అనేక భౌగోళిక మార్పులు చోటుచేసుకున్నవి అని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మోషే దినములలో కూడా ఈ నాలుగు శాఖలకు నీరందించిన ఒకే నది ఉండలేదు. నీటి యొక్క ఈ ముఖ్యమైన నిధి యుగసమాప్తిలో మాత్రమే ప్రత్యక్షమవుతుంది అని లేఖనములు బోధించుచున్నాయి. అయినను, ఈ ముఖ్యమైన నిధి ద్వారా తడపబడిన నాలుగు నదులను గూర్చి మోషే ప్రస్తావించుట ఏదెను యొక్క వాస్తవిక స్థానమును గూర్చి ఒక అంచనాను ఇస్తుంది.

2:14లో ప్రస్తావించబడిన హిద్దెకెలు లేక టిగ్రిస్ మరియు యూఫ్రటీసు నదులను ఆధునిక దిన టిగ్రిస్ మరియు యూఫ్రటీసు నదులు ఉన్న ప్రదేశముతో గుర్తించవచ్చు. ఆదికాండము ఈ నదులను గూర్చి ప్రస్తావించుట ఏదెను మెసొపొతమియ ప్రాంతములో ఉన్నదను బబులోను పురాణముతో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆదికాండము సమ్మతిస్తునట్లు అనేకమంది ఆధునిక వ్యాఖ్యానకర్తలకు సూచించింది. బబులోనీయుల భాషలో, ఎడిన్ అనగా "ఒక మైదానము," లేక "బహిరంగ విశాలస్థలము," ఈ పదము టిగ్రిస్-యూఫ్రటీసు యొక్క లోతట్టు ప్రాంతములను వర్ణించుటకు సరిగా సరిపోతుంది. అయితే హెబ్రీ భాషలో, *ఈడెన్* అనగా "ఒక మైదానము" కాదు. "ఒక రమ్యమైన లేక మనోహరమైన స్థలము" అని దీని అర్థము. కాబట్టి, మోషే బబులోనీయ పదమును ఏ విధముగా కూడా ఉపయోగించుటలేదు. అతడు ఏదెను అను బబులోనీయ పదము వలె వినిపించు హెబ్రీ పదమును ఉపయోగించాడు, కాని ఈ స్థలమును గూర్చి అతడు కలిగియుండిన ఆలోచన మాత్రం వేరైయున్నది. వాస్తవానికి, ఏదెను మెసొపొతమియ ప్రాంతమునకు మాత్రమే పరిమితము కాలేదు అని ఆదికాండములోని కథనము విశేషముగా సూచిస్తుంది. ఆదికాండము 2:10లో మనము చూసినట్లు, టిగ్రిస్ మరియు యూఫ్రటీసు నదులు ఏదెనులో ఉండిన మరింత గొప్ప నదిలో నుండి ప్రవహించాయి. 10వ వచనములో మనము చదువునట్లు:

> **ఆ తోటను తడుపుటకు ఏదెనులో నుండి ఒక నది బయలు దేరి అక్కడనుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను (ఆది. 2:10).**

ఏదెనులో ఉన్న నది టిగ్రిస్ మరియు యూఫ్రటీసు నదులకు నీరు అందించింది అని ఈ లేఖనము బోధిస్తుందిగాని, ఏదెను టిగ్రిస్- యూఫ్రటీసు ప్రాంతములకు మాత్రమే పరిమితము కాలేదు. ఏదెను యొక్క తూర్పు ప్రాంతములను గూర్చి ఒక సాధారణ అవగాహనను కలిగించుటకు మోషే టిగ్రిస్ మరియు యూఫ్రటీసు నదులను ప్రస్తావించాడు. తూర్పున ఉన్న ఈ గొప్ప నదులు ఏదెను యొక్క తూర్పు సరిహద్దులను సూచించాయి.

ఆదికాండము 2లో ప్రస్తావించబడిన ఇతర నదుల యొక్క స్థానముల ద్వారా ఈ అవగాహన నిర్థారించబడింది. 2:11, 13లో మోషే మరొక రెండు నదులను ప్రస్తావించాడు. ఏదెనులోని నది పీషోనుకు నీరందించగా, అది హవీలా ప్రాంతమునకు ప్రవహించింది, మరియు అది గీహోనుకు నీరందించగా, అది కూషు దేశమంతా ప్రవహించింది అని అతడు వ్రాస్తాడు. పాత నిబంధనలో, హవీలా మరియు కూషు దేశములు ఐగుప్తు దేశముతో అనుసంధానము కలిగియుండినవి. గొప్ప నదియైన నైలు నది యొక్క అనుబంధములో మోషే ఈ నదులను ఏ విధంగా అర్థము చేసుకున్నాడో మనకు తెలియదుగాని, ఉత్తర ఐగుప్తు ప్రాంతమును అతడు ఏదెను యొక్క పడమర సరిహద్దుగా ప్రస్తావించాడు అని మాత్రం మనము ఖచ్చితముగా చెప్పవచ్చు.

కాబట్టి, మోషే ఆలోచన ప్రకారం, ఏదెను ఒక చిన్న స్థలము కాదు అని మనము చూడవచ్చు. అది టిగ్రిస్-యూఫ్రటీసు ప్రాంతము నుండి ఐగుప్తు సరిహద్దు వరకు వ్యాపించిన ఒక విశాలమైన స్థలము — మనము ఇప్పుడు సారవంతమైన చంద్ర వంక అని పిలచు ప్రాంతమంతా. ఈ రమ్యమైన స్థలములోనే ఒక విశేషమైన తోట, అనగా ఏదెను తోట ఉంది, ఇది ఏదెను అను ఒక విశాలమైన ప్రాంతమునకు మధ్యలో ఉంది.

ఆరంభములో, ఏదెనును మోషే సారవంతమైన చంద్ర వంకతో గుర్తించుట అంత ప్రాముఖ్యమైన విషయముగా అనిపించదు. కాని వాస్తవానికి, మోషే ఆదికాండమును వ్రాయుచుండగా ఇశ్రాయేలు కొరకు ఏదెను యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుటకు ఇది చాలా ప్రాముఖ్యమైనదిగా ఉండినది.

ఆదికాండము పుస్తకములోని మరొక చోట, ఏదెను భూమిని, సారవంతమైన చంద్ర వంకను దేవుడు ఇశ్రాయేలుకు వాగ్దానము చేశాడని, అతడు వారిని అక్కడికే తీసుకొని వెళ్లుచున్నాడని ఇశ్రాయేలుకు బోధించుటకు మోషే ఆదికాండము 2ను మరలా ప్రస్తావించాడు. ఆది. 15:18-21లో దేవుడు అబ్రాహాముతో మాట్లాడినప్పుడు ఈ దృష్టి కోణము మరింత స్పష్టమవుతుంది. ఈ వాక్య భాగములో దేవుడు వాగ్దాన భూమి యొక్క సరిహద్దులను వర్ణించిన విధానమును వినండి:

> ఆ దినమందే యెహోవా ఐగుప్తు నది మొదలుకొని గొప్ప నదియైన యూఫ్రటీసు నదివరకు ఈ దేశమును, ... నీ సంతానమున కిచ్చియున్నానని అబ్రాముతో నిబంధన చేసెను (ఆది. 15:18-21).

అతని భూమి టిగ్రిస్-యూఫ్రటీసు వరకు వ్యాపిస్తుందని, మరియు అది "ఐగుప్తు నది" వరకు చేరుతుంది అని ఒక వైపున దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేయుట మనము చూస్తాము. "ఐగుప్తు నది" నైలు నదిని సూచించదుగాని, ఐగుప్తు ప్రాంతము యొక్క సీనాయి సరిహద్దులో ఉన్న ఒక చిన్న నదిని సూచిస్తుంది అని అనేకమంది వ్యాఖ్యానకర్తలు సూచిస్తారు. ఏది ఏమైనా, ఈ వచనము ఆదికాండము 2లో ఏదెను యొక్క భౌగోళిక సరిహద్దులను పోలియున్నది అను విషయము మాత్రం స్పష్టమవుతుంది. దేవుడు అబ్రాహాముకు మరియు అతని వారసులకు ఒకప్పుడు ఏదెను ప్రాంతము అని పిలువబడిన దేశమును వాగ్దానము చేశాడని ఆదికాండము 2ను గూర్చి ఇక్కడ చేసిన ప్రస్తావన స్పష్టము చేస్తుంది. మోషే ఆలోచన ప్రకారం, ఇశ్రాయేలు కనాను వైపుకు పయనించుచుండగా, వారు వాస్తవానికి ప్రాచీన ఏదెను ప్రాంతము వైపుకు ప్రయాణం చేశారు.

ఇశ్రాయేలు ఏదెనుకు వెళ్లుట యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపుటకు, మోషే ఆ స్థలము యొక్క పరిశుద్ధతను ఉద్ఘాటించాడు. అతడు వారిని నడిపించుచున్న వాగ్దాన దేశములో వారు దేవుని యొక్క విశేషమైన సన్నిధిలోనికి ప్రవేశించే ఆశీర్వాదమును పొందుకోవచ్చని ఇశ్రాయేలుకు బోధించుటకు అతడు ఏదెను యొక్క పరిశుద్ధతను గూర్చి ప్రస్తావించాడు.

## పరిశుద్ధత

మందిరమును వర్ణించుటకు ఉపయోగించిన పదములను ఉపయోగించుట ద్వారా ప్రాథమికముగా మోషే ఏదెను యొక్క పరిశుద్ధతను తెలియజేశాడు. దేవుడు సర్వవ్యాపియైయుండి సాధారణ భావనలో ప్రతి చోట ఉన్నప్పటికీ, దేవుడు తన ప్రజలను కలుసుకొనుటకు ఒక విశేషమైన రీతిలో ప్రత్యక్షమగుటకు మోషే మందిరమును నిర్మించాడు, మరియు ఈ మందిరములో దేవుడు తన సన్నిధిని కనుపరచేవాడు, తన ధర్మశాస్త్రమును ఇచ్చేవాడు, తన ప్రజల యొక్క ఆరాధనను స్వీకరించేవాడు మరియు వారిని తన కనికరముతో దీవించేవాడు. కాబట్టి, మందిరమును వర్ణించుటకు ఉపయోగించిన పదములనే ఉపయోగించి ఏదెను తోటను మోషే వర్ణించినప్పుడు, ఏదెను, మరియు కనాను భూమి మీద దేవుని విశేషమైన సన్నిధి కలిగియున్న స్థలములని అతడు బయలుపరచాడు. అక్కడ, ఇశ్రాయేలు దేవుని యొక్క గొప్ప ఆశీర్వాదమును పొందుకోవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మందిరము వలెనె ఏదెను కూడా దేవుని యొక్క విశేషమైన సన్నిధి కలిగిన పరిశుద్ధ స్థలమైయుండెను అని ఏదెనులోని కనీసం ఏడు విషయములు సూచించుచున్నాయి. మొదటిగా, 3:8లో దేవుడు "తోటలో సంచరించెను" అని మోషే చెప్పినప్పుడు అతడు ఒక ప్రత్యేకమైన వ్యక్తీకరణమును ఉపయోగించాడు. "సంచరించెను" అని అనువదించబడిన హెబ్రీ పదము *మిట్ హాలెక్* (*מִתְהַלֵּךְ*). ఈ పదజాలము చాలా ప్రాముఖ్యమైనది ఎందుకంటే లేవీ. 26:12 మరియు ఇతర లేఖన భాగములలో మందిరములో దేవుని సన్నిధిని వర్ణించుటకు మోషే ఉపయోగించిన విశేషమైన విధానములలో ఇది ఒకటి.

రెండవదిగా, జీవ వృక్షము ఏదెను తోటలో ఒక కేంద్ర బిందువుగా ఉన్నది అని 2:9లో మనము చదువుతాము. ఈ పవిత్రమైన వృక్షము దానిలో నుండి తినినవారికి నిత్య జీవమును అనుగ్రహించు శక్తిని కలిగియుండెను. బైబిలు దీనిని ప్రత్యక్షంగా చెప్పకపోయినప్పటికీ, ప్రాచీన ప్రపంచములోని పలు చోట్ల పవిత్రమైన స్థలములలో రకరకాల జీవ వృక్ష చిత్రములు ఉండినవని ఆధునిక పురావస్తు పరిశోధనలు సూచించాయి. మోషే మందిరములోని ఏడు కొమ్మలు కలిగిన దీపవృక్షమైన మెనోరా ఈ జీవ వృక్షము యొక్క ఒక రకమైన ప్రతిబింబము అని ఈ రుజువు బలముగా సూచిస్తుంది. ఈ విధముగా, ఏదెను తోట భూమి మీద వాస్తవిక పరిశుద్ధ స్థలముగా చూపబడింది.

ఆ ప్రాంతములో ఉన్న బంగారము మరియు గోమేధికము మీద మోషే పెట్టిన దృష్టి ఏదెను యొక్క పరిశుద్ధతను సూచించిన మూడవ విధానమైయున్నది. ఏదెను ప్రాంతములో కూడా బంగారము మరియు గోమేధకము విస్తారముగా ఉండెను అని 2:12లో మనము నేర్చుకుంటాము. ఊహించు విధముగానే, మందిరము యొక్క నిర్మాణములో కూడా బంగారము మరియు గోమేధకము ప్రాముఖ్యమైన భాగములైయుండెను అని నిర్గమ. 25-40లో ప్రస్తావించబడింది.

ఏదెను తోట మరియు మందిరముకు మధ్య ఉన్న నాల్గవ అనుబంధము ఏమనగా కెరూబులు లేక దేవదూతల యొక్క సన్నిధి. 3:24 ప్రకారం, జీవ వృక్షమునకు కంచెగా దేవుడు ఏదెను తోటలో కెరూబులను ఉంచాడు. అదే విధముగా, నిర్గమ. 25:18 మరియు 37:9 వంటి లేఖనభాగములలో వలె మందిరము యొక్క అలంకరణలన్నిటిలో కెరూబులు ప్రత్యక్షమవుతాయి. ఈ కెరూబులు ఇశ్రాయేలుకు పరలోకములో ఉన్న దేవదూతలను గూర్చి మాత్రమేగాక, ఏదెను లోని పరిశుద్ధ స్థానమును కాయు దేవదూతలను కూడా జ్ఞాపకము చేశాయి.

ఐదవదిగా, ఏదెను యొక్క ప్రవేశము "తూర్పున" ఉన్నదని, అనగా తూర్పు దిక్కున ఉన్నదని 3:24లో మనము చదువుతాము. మందిరము యొక్క ప్రవేశ ద్వారము కూడా తూర్పు దిక్కున ఉన్నదని నిర్గమ. 27:13 మరియు అనేక ఇతర లేఖన భాగములలో గుర్తించు వరకు ఈ సత్యము అంత ప్రాముఖ్యమైనదిగా అనిపించదు. పురాతన పశ్చిమ ఆసియాలోని అనేక దేవాలయములలో కూడా ఈ విధంగానే ఉండేది. మరొకసారి, ఏదెను దేవుని యొక్క పరిశుద్ధ సన్నిధిగా చూపబడింది.

ఆరవదిగా, ఏదెనులో ఆదాము యొక్క పరిచర్యను గూర్చి మందిరములో లేవీయుల పరిచర్యకు ఉపయోగించిన భాషను ఉపయోగించి మోషే మాట్లాడాడు. తోటలో ఆదాము యొక్క బాధ్యతను మోషే 2:15లో ఈ విధముగా వర్ణించాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను (ఆది. 2:15).

ఈ పదములు సంఖ్యా. 3:7-8 మరియు 8:26లో కూడా కనిపిస్తాయి. అక్కడ, ఇవే వ్యక్తీకరణములను ఉపయోగించి మోషే మందిరములో లేవీయుల యొక్క పనిని వర్ణించాడు. ఆదాము హవ్వలు ఏదెను తోటలో యాజకుల వలె పని చేశారు.

ఏడవదిగా, ఏదెను తోట సృష్టి యొక్క ఆరు దినముల తరువాత చేయబడింది అని గుర్తించుట చాలా ప్రాముఖ్యము. ఇంతకు ముందు పాఠములో మనము చూసినట్లు, ఆరు దినముల సృష్టి ఆది. 2:1-3లో దేవుడు విశ్రాంతి తీసుకొనుటతో ముగిసింది. ఆసక్తికరముగా, నిర్గమ. 24:16 మరియు తరువాత వచనముల ప్రకారం, మోషే ఆరు దినములు దేవునితో పర్వతము మీద గడిపాడు, మరియు మందిరమును నిర్మించమని ఏడవ దినమున దేవుడు అతనికి హెచ్చరికలను ఇచ్చాడు.

మందిరము వలెనె మోషే ఏదెను తోటను కూడా పరిశుద్ధమైన స్థలముగా గుర్తించాడని ఏదెను యొక్క ఈ ఏడు లక్షణములు తెలియజేస్తాయి. అది లోకములో దేవుని యొక్క విశేషమైన సన్నిధి ఉండిన స్థలము. మరియు ఆ స్థలమునకు దగ్గరగా ఉండుట అంటే దేవుని ఆశీర్వాదములకు దగ్గరగా ఉండుటయే.

మనము ఇంతకు ముందే చూసినట్లు, కనాను ఏదెను ఉండిన స్థలమని మోషే నమ్మాడు. ఫలితంగా, ఏదెను యొక్క పరిశుద్ధ స్వభావము మీద దృష్టిపెట్టుట ద్వారా, మోషే కనాను యొక్క పవిత్ర స్వభావము వైపుకు కూడా దృష్టిని ఆకర్షించుచున్నాడు. కనానుకు దగ్గరగా ఉండుట అంటే ఆరంభము నుండి ఆయన తన పరిశుద్ధ నివాసముగా ఎంచుకున్న స్థలమునకు దగ్గరగా ఉండుటయే. ఈ భవిష్యత్ పరిశుద్ధ స్థలమును గూర్చి మోషే యొక్క బోధనను చూచుటకు ఉత్తమమైన లేఖన భాగము ద్వితీ. 12:10-11. అక్కడ అతడు ఈ మాటలను వ్రాశాడు:

> మీరు యొర్దాను దాటి మీ దేవుడైన యెహోవా మీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న దేశమున నివాసులైన తరువాత ఆయన మీ చుట్టునుండు శత్రువులందరు లేకుండ మీకు విశ్రాంతి కలుగజేసినందున మీరు నెమ్మది పొందునప్పుడు నేను మికాజ్ఞాపించు సమస్తమును, అనగా మీ దహన బలులను మీ బలులను మీ దశమ భాగములను ప్రతిష్ఠితములుగా మీరు చేయు నైవేద్యములను మీరు యెహోవాకు మ్రొక్కుకొను మీ శ్రేష్ఠమైన మ్రొక్కుబళ్లను మీ దేవుడైన యెహోవా తన నామమునకు నివాసస్థానముగా ఏర్పరచుకొను స్థలమునకే మీరు తీసికొనిరావలెను (ద్వితీ. 12:10-11).

కనాను దేశమును గూర్చి మోషే కలిగియుండిన దర్శనము యొక్క మూల లక్షణములలో ఒక దానిని ఈ లేఖన భాగము బయలుపరుస్తుంది. ఒక దినమున కనాను దేవుని సన్నిధి — యెహోవా దేవాలయము — యొక్క నిత్య నివాసముగా ఉంటుంది అని అతడు ఉద్ఘాటించాడు. ఖచ్చితముగా, మోషే దినములలోని కనాను దేశము వాస్తవిక ఏదెను యొక్క ప్రతిబింబముగా ఉండెను. యెరూషలేములో సొలొమోను దేవాలయమును నిర్మించినప్పుడు కూడా, వాగ్దాన దేశము పూర్తిగా పాపము నుండి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విమోచింపబడలేదు మరియు దాని యొక్క వాస్తవిక వైభవములోనికి పునరుద్ధరించబడలేదు. అయినను, ఏదెను యొక్క పరిశుద్ధతను గూర్చి మోషే వ్రాయుచుండగా, భవిష్యత్తులో ఒక దినమందు వారి దేశము ఏ విధముగా ఉండబోతుందో అను దర్శనమును అతడు ఇశ్రాయేలీయుల ముందు ఉంచాడు. వాగ్దాన భూమిలో ప్రవేశించుట అంటే ఏదెను ప్రాంతములోనికి, అనగా భూమి మీద దేవుని యొక్క పరిశుద్ధమైన సన్నిధి ఉన్న స్థలములోనికి ప్రవేశించుటయే. ఆరంభములో ఆదాము హవ్వలను దేవుడు ఒక అద్భుతమైన దేవాలయ తోటలో ఉంచినట్లే, దేవుడు ఇప్పుడు ఇశ్రాయేలును కనానుకు తీసుకొని వస్తున్నాడు, మరియు ఒకసారి వారు ఆ భూమిలో నివసించిన తరువాత, దేశము దేవుని యొక్క విశేషమైన సన్నిధిలో నివసించు ఆశీర్వాదములను అనుభవించుట ఆరంభిస్తుంది.

వాగ్దాన దేశములో ఇశ్రాయేలు కొరకు ఎదురుచూసిన కృపకు మాదిరిగా ఏదెనులో ఆదాము హవ్వల ఆశీర్వాదములను మోషే ఎలా తెలియపరచాడో చూశాము గనుక, ఇప్పుడు ఆదికాండము 2-3లోని రెండవ అంశమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: ఆదాము హవ్వల స్వామిభక్తిని దేవుడు పరీక్షించుట. ఈ ఉద్దేశము మోషే యొక్క వర్ణనలో కీలక పాత్ర పోషించింది.

## స్వామిభక్తి

స్వామిభక్తి అను అంశము ఏదెను ను గూర్చి మోషే యొక్క వృత్తాంతములో ఒక కీలకమైన విషయముగా ఉన్నది. ఏదెను అద్భుతమైన ఆశీర్వాదము కలిగియున్న స్థలమైయున్నప్పటికీ, దానిలో నైతిక బాధ్యత కూడా అవసరమైయుండినది. వారు వెళ్ళుచున్న వాగ్దాన దేశములో ఇశ్రాయేలు దేవుని ఆజ్ఞలకు విధేయులవ్వాలని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకము చేయుటకు కూడా మోషే ఈ సత్యమును ఉద్ఘాటించాడు.

ఈ అంశమును మోషే ఎందుకు ఉద్ఘాటించాడో గ్రహించుటకు, మనము రెండు విషయములను చూడవలెను: ఏదెను తోటలో స్వామిభక్తి యొక్క అవసరత, మరియు కనానులో స్వామిభక్తి యొక్క అవసరత. ఏదెను తోటలో ఆదాము హవ్వల నుండి దేవుడు ఆశించిన స్వామిభక్తిని మొదట చూద్దాము.

### ఏదెనులో

తోటలో స్వామిభక్తి యొక్క భావము ఆదికాండము 2వ అధ్యాయము యొక్క ఆరంభములోనే కనిపిస్తుంది మరియు తరువాత 2, 3 అధ్యాయములలో తరచుగా కనిపిస్తుంది. మరియు అనేక విధాలుగా, ఇది ఈ అధ్యాయముల యొక్క కేంద్ర అంశముగా ఉన్నది. ఆది. 2:16-17లో నమ్మకత్వము కొరకు దేవుడు ఆదామును సవాలు చేసిన విధానమును వినండి:

> మరియు దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను (ఆది. 2:16-17).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు ఈ వృక్షమును మన మొదటి తల్లిదండ్రులు భుజించకుండా ఎందుకు నిషేధించాడో స్పష్టముగా తెలియదు; వాస్తవానికి, మంచి చెడులను తెలుసుకొనుట లేఖనములోని ఇతర భాగాలలో మంచి యీవిగా యెంచబడింది. అయినను, ఈ అనిశ్చితి ఉన్నప్పటికి కూడా, ఆదాము హవ్వలు తనకు నమ్మకస్తులుగా ఉంటారో లేదో దేవుడు పరీక్షించాలని అనుకున్నాడు అను విషయం మాత్రం స్పష్టముగా ఉంది. ఆదాము హవ్వలు విధేయులైయుంటే, వారు దేవుని నుండి మరి ఉన్నతమైన దీవెనలను పొందుతారు. కాని వారు ఒకవేళ ఎదురిస్తే, వారు దేవుని తీర్పును ఎదుర్కొంటారు. ఏదెను ఒక పవిత్రమైన స్థలము, కాబట్టి అక్కడ నివసించిన ప్రజలు కూడా పరిశుద్ధులైయుండవలసియుండెను.

## కనానులో

ఏదెను తోటలో స్వామిభక్తి యొక్క పరీక్ష మీద దృష్టిపెట్టి, తాను వాగ్దాన భూమిలోనికి నడిపించుచున్న ఇశ్రాయేలీయుల యొద్ద నుండి స్వామిభక్తి ఆశించబడింది అనే ఒక పోలికగల అర్హతను మోషే ఉద్ఘాటించాడు. మోషే ఇశ్రాయేలును వాగ్దాన దేశమునకు నడిపించుచుండగా, వారు దేవునికి నమ్మకస్తులుగా ఉండాలని ఆయన కోరుచున్నాడని అతడు తరచుగా హెచ్చరించాడు. మోషే ఈ బోధనను ద్వితీయోపదేశకాండములో సంక్షిప్తముగా క్రోడీకరించాడు. ద్వితీ. 8:1లో మనము ఈ మాటలను చదువుతాము:

> మీరు బ్రదికి అభివృద్ధినొంది యెహోవా మీ పితరులతో ప్రమాణముచేసిన దేశమునకు పోయి దాని స్వాధీన పరచుకొనునట్లు నేడు నేను నీ కాజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను (ద్వితీ. 8:1).

వారు కనాను దేశమునకు ప్రవేశించి దానిని స్వాధీనపరచుకొనునట్లు ఇశ్రాయేలు యొద్ద నుండి దేవుడు స్వామిభక్తిని కోరాడని ఈ లేఖనభాగము స్పష్టము చేస్తుంది. వాస్తవానికి, దేశము యొక్క అరణ్య సంచారము అంతటిలో, వారు పరిశుద్ధులుగా ఎలా ఉండాలో బోధించుటకు దేవుడు ఇశ్రాయేలీయులను పరీక్షించాడు. ద్వితీ. 8:2లో మనము ఈ మాటలను చదువుతాము:

> మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములో నున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము (ద్వితీ. 8:2).

అంతేగాక, ఇశ్రాయేలు దేశము పరిశుద్ధ దేశములోనికి ప్రవేశించిన తరువాత వారు దేవునికి స్వామిభక్తి కలిగియుండాలని లేనియెడల వారు తమ ఆధిక్యమును కోల్పోతారని కూడా మోషే స్పష్టము చేశాడు. ద్వితీ 8:10-20 అతడు దీనిని తెలియపరచిన విధానమును వినండి:

> నీవు తిని తృప్తిపొంది నీ దేవుడైన యెహోవా నీకిచ్చిన మంచి దేశమునుబట్టి ఆయనను స్తుతింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఆయన ఆజ్ఞలను విధులను కట్టడలను నీవు అనుసరింపక నీ దేవుడైన యెహోవాను మరచి ... నిన్ను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> రప్పించిన నీ దేవుడైన యెహోవాను మరచెదవేమో ... నీవు ఏమాత్రమైనను నీ దేవుడైన యెహోవాను మరచి యితరదేవతల ననుసరించి పూజించి నమస్కరించిన యెడల మీరు నిశ్చయముగా నశించిపోదురని నేడు మిమ్మునుగూర్చి నేను సాక్ష్యము పలికియున్నాను. నీ యెదుటనుండకుండ యెహోవా నశింపజేయుచున్న జనములు వినకపోయినట్టు మీ దేవుడైన యెహోవా మాట మీరు వినకపోయినయెడల మీరును వారివలెనే నశించెదరు (ద్వితీ. 8:10-20).

ఆదాము హవ్వల వలె ఇశ్రాయేలీయులు కూడా దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించే అవకాశం ఉన్నదని మోషే ఎరిగియున్నాడు. మరియు ఈ ధోరణుల వలన, కనానులో నివసించువారందరి యొద్ద నుండి దేవుడు స్వామిభక్తిని కోరాడని హెచ్చరించుటకు మోషే తోటలో ఆదాము హవ్వల యొక్క పరీక్ష మీద దృష్టిపెట్టాడు. అవును, ఇశ్రాయేలు నుండి దేవుడు పరిపూర్ణతను ఆశించలేదు, మరియు దేవుని కృప వలన మాత్రమే ఒకడు నమ్మకముగా ఉండగలడు. అయినను, అఘోరమైన విధముగా ఇశ్రాయేలు దేవుని నియమాలను ఉల్లంఘించి తోటలో ఆదాము హవ్వలు చేసినట్లు ఆయన నుండి దూరమైతే, వారు వాగ్దాన దేశములోని ఆశీర్వాదములను అనుభవించలేరు. వాగ్దాన దేశమునకు కొనసాగమని మోషే ఇశ్రాయేలును ప్రోత్సహించుచుండగా, దేశములో జీవితము యొక్క ఈ నియమమును వారు గుర్తుంచుకోవాలని అతడు కోరాడు. ద్వితీయోపదేశకాండములోని బోధను మనస్సులో ఉంచుకొని, ఆదాము హవ్వల నుండి మోషే స్వామిభక్తిని ఆశించుటకు గల ముఖ్య కారణమును మనము చూడవచ్చు. దేవుని ఆజ్ఞలకు విధేయులగుట ద్వారా ఆదాము హవ్వలు చేసినదానిని తల్లకిందులు చేయమని ఇశ్రాయేలీయులను ప్రోత్సహించుటకు అతడు ఈ విషయమును ఉద్ఘాటించాడు. ఆదాము హవ్వలు తోటలో పరీక్షించబడి పాపము చేశారు కాబట్టి వారు బహిష్కరించబడ్డారు. మోషే దినములలో, ఇశ్రాయేలు ఏదెను తోట వెలుపలనే నివసించింది, కాని ఏదెను లోనికి తిరిగి ప్రవేశించి దేవుని ఆశీర్వాదములో అక్కడ నివసించునట్లు దేశమును సిద్ధపరచుటకు దేవుడు వారిని పరీక్షించాడు.

కాబట్టి మోషే ఆదాము హవ్వల దినములలో ప్రాచీన కాలములో జరిగిన సన్నివేశములను గూర్చి ఇశ్రాయేలుకు వివరించుట మాత్రమేగాక, ఏదెను తోటలో స్వామిభక్తి యొక్క పరీక్షను గూర్చి వ్రాశాడని మనము చూడవచ్చు. ఆయన తన దినములలో జరుగుతున్నదానిని కూడా వివరించాడు. దేవుడు ఇశ్రాయేలుకు ఏదెను తోటలో ఒక అద్భుతమైన ఆశీర్వాదమును వాగ్దానము చేశాడు. అయినను, ఆదాము హవ్వల వలెనె, వారు దేవునికి నమ్మకముగా లేని పక్షమున వారు ఈ ఆశీర్వాదములను అనుభవించలేరు. పరిశుద్ధ జనాంగముగా, దేవుని ఆజ్ఞల పట్ల పూర్తి నిబద్ధత కలిగి విశ్వాసము ద్వారా జీవించమని మోషే ఇశ్రాయేలుకు పిలుపునిచ్చాడు. అప్పుడు మాత్రమే వారు వాగ్దాన దేశములో ప్రవేశించి అక్కడ సమాధానముతో జీవించు అవకాశం ఉండేది.

ఇప్పటి వరకు ఏదెను ప్రదేశమును మరియు కనాను ప్రదేశమును భూమి మీద దేవుని ఆశీర్వాదము ఉన్న స్థలముగా మోషే ఎలా చిత్రీకరించాడో మనము చూశాము, మరియు వాటిలో నివసించిన ప్రజల నుండి ఈ రెండు ప్రదేశములు నమ్మకమైన పరిచర్యను కోరాయి అను ఆలోచనను కూడా మనము చూశాము. ఇప్పుడు ఇశ్రాయేలు కొరకు ఆదికాండము 2 మరియు 3 అధ్యాయములు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అందించిన వాస్తవిక అర్థము యొక్క మూడవ కోణమును మనము చూడబోతున్నాము: ఆదాము హవ్వల స్వామిద్రోహము యొక్క పరిణామాలు.

## పరిణామాలు

తోటలో చూపిన అపనమ్మకత్వము యొక్క పరిణామాలను చూచుటకు, ఆదాము హవ్వలు చేసిన పాపమునకు మూడు ఫలితములను మనము చూద్దాము: మరణము, బాధ, మరియు బహిష్కరణ.

### మరణము

మొదటి స్థానములో, పాపము యొక్క పరిణామము మరణమని ఆదాము హవ్వలను దేవుడు హెచ్చరించినట్లు మోషే వివరించాడు. ఈ ఆలోచన ఆది. 2:17లో దేవుడు ఆదామును హెచ్చరించిన సందర్భములో మొదటిసారి కనిపిస్తుంది. అక్కడ, దేవుడు ఇలా సెలవిచ్చాడు:

> అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను (ఆది. 2:17).

"నీవు నిశ్చయముగా చచ్చెదవు" అను మాటలు నిశ్చయముగా రానున్న మరణమును గూర్చి సూచిస్తాయి. ఈ వ్యాకరణ నిర్మాణము మోషే ధర్మశాస్త్రము ఇచ్చిన మరణ శిక్షకు చాలా దగ్గర పోలిక కలిగియున్నది. ఘోర నేరములు చేసినవారికి మరణ శిక్షను మోషే ధర్మశాస్త్రము ప్రతిపాదించినప్పుడు, "వాడు నిశ్చయముగా చచ్చును," లేక "వారు నిశ్చయముగా చచ్చుదురు" అని మోషే ప్రకటించాడు. ఈ వ్యక్తీకరణములు మరణ శిక్షను ప్రకటించుటకు నియమానుసార మార్గములు అని ఈ వాక్య భాగముల యొక్క చట్టబద్ధ నేపథ్యము బలముగా సూచిస్తుంది. ఆదాము హవ్వలు వెంటనే మరణిస్తారని దేవుడు చెప్పలేదుగాని, పాపము తరువాత మరణము నిశ్చయముగా కలుగుతుంది.

ఈ వెలుగులో ఆది. 2:17లో ఆదాముకు దేవుడిచ్చిన బెదిరింపు, ఆదాము మరణ శిక్షను అనుభవిస్తాడు అని సూచిస్తుంది అని మనం అర్థము చేసుకోవచ్చు. అతడు మరణ శిక్షను అనుభవిస్తాడు. లోకములోనికి మరణము ఎలా వచ్చినదో వివరించుటకు మోషే ఆదాము పాపము యొక్క పరిణామమును గూర్చి నిశ్చయముగా వ్రాశాడు, కాని అతని ఉద్దేశ్యము తాను వ్రాసిన ఇశ్రాయేలీయుల అనుభవమునకు కూడా సూటిగా అనుబంధము కలిగియున్నది. వారికి మరణము బాగా తెలుసు. ఐగుప్తును విడచిన మొదటి తరమువారిలో అనేకులు దేవునిపై తిరుగుబాటు చేశారు గనుక మరణించిన విషయం మోషే పాఠకులకు తెలుసు. సంఖ్యా 26:65లో మోషే వ్రాసినట్లు:

> ఏలయనగా వారు నిశ్చయముగా అరణ్యములో చనిపోవుదురని యెహోవా వారిని గూర్చి సెలవిచ్చెను. యెపున్నె కుమారుడైన కాలేబును నూను కుమారుడైన యెహోషువయు తప్ప వారిలో ఒక్కడైనను మిగిలి యుండలేదు (సంఖ్యా. 26:55).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరొకసారి, “వారు అరణ్యములో చనిపోవుదురు” అను భాషను మనము చూస్తాము, ఇది మోషే ధర్మశాస్త్రమును మరియు తోటలో ఆదాము హవ్వల వృత్తాంతమును ప్రస్తావిస్తుంది.

ఈ విధముగా, ఇశ్రాయేలీయులు ఆదాము హవ్వల వృత్తాంతమును విని, అరణ్యములో తమ మరణానుభవమును ఆదాము హవ్వలు దేవుని ఆజ్ఞను ఉల్లంఘించుటతో అనుబంధపరచుకోవచ్చు. మొదటి తల్లిదండ్రులకు మరణ శిక్ష విధించబడుట తోటలో దేవుని ఆజ్ఞను ఉల్లంఘించుట వలన కలిగిన పరిణామమైయున్నది. మరియు మోషే దినములలో దేవుని ఆజ్ఞలను బహుగా ఉల్లంఘించిన ఇశ్రాయేలీయులకు కూడా ఇదే శిక్ష విధించబడింది.

### బాధ

ఆదికాండములోని వృత్తాంతమును మనము చదువునప్పుడు, ఆదాము హవ్వలకు మరణము వెంటనే రాలేదు అని స్పష్టమవుతుంది. దేవుడు ఆదాము హవ్వలకు మొదటిగా బాధతో కూడిన జీవితమును విధించాడు. ఒక వైపున, ఆది. 3:16లో మనము ఈ మాటలను చదువుతాము:

> ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను (ఆది. 3:16).

మరొక వైపున, దేవుడు ఆదాముపై బాధతో కూడిన జీవనమును కూడా మోపాడు. ఆది. 3:17లో ఆదాముకు చెప్పబడిన ఈ మాటలను మనము చదువుతాము:

> ఆయన ఆదాముతో నీవు నీ భార్యమాట విని తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు (ఆది. 3:17).

తోటలో పాపము యొక్క పరిణామములను గూర్చి మోషే చెప్పగలిగిన విషయములన్నిటిలో, మానవుని బాధ మీద పెట్టబడిన ఈ రెండింతల దృష్టి ఇశ్రాయేలు కొరకు అతడు ఈ వృత్తాంతమును వ్రాసిన ఉద్దేశ్యమునకు సరిగా అనుకూలిస్తుంది. వారు కనాను దేశమునకు వెలుపల నివసించుచుండగా, వారు ఇక్కడ ప్రస్తావించబడిన వేదనలనే అనుభవించారు. అయితే వాగ్దాన దేశములో జీవితమును మోషే వర్ణించిన విధానమును వినండి. ద్వితీ. 11:10-12లో మనము ఈ మాటలను చదువుతాము:

> మీరు స్వాధీనపరచుకొనబోవు దేశము మీరు బయలుదేరి వచ్చిన ఐగుప్తుదేశము వంటిది కాదు. అక్కడ నీవు విత్తనములు విత్తి కూరతోటకు నీరు కట్టినట్లు నీ కాళ్లతో నీ చేలకు నీరు కట్టితివి. మీరు నది దాటి స్వాధీనపరచుకొనుటకు వెళ్లుచున్న దేశము కొండలు లోయలుగల దేశము. అది ఆకాశవర్షజలము త్రాగును. అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము. నీ దేవుడైన యెహోవా కన్నులు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును (ద్వితీ. 11:10-12).

క్లుప్తంగా, కనాను వెలుపల వారు ఎదుర్కొన్న బాధ నుండి ఉపసమనము కలుగు స్థలమునకు మోషే ఇశ్రాయేలును తీసుకొని వెళ్లుచుండెను. ఫలితంగా, ఆదాము హవ్వలకు కలిగిన బాధను గూర్చి మోషే వ్రాసినప్పుడు, బాధకు కారణమైన అపనమ్మకత్వము నుండి దూరముగా ఉండమని, దేవునికి నమ్మకస్తులుగా ఉండమని అతడు తన ఇశ్రాయేలీయ పాఠకులకు పిలుపునిచ్చాడు, తద్వారా కనానుకు తిరిగివెళ్లి దేవుని ఆశీర్వాదములలో జీవితము యొక్క ఆనందమును వారు అనుభవించగలుగుతారు.

### బహిష్కరణ

ఆదాము హవ్వల యొక్క స్వామిద్రోహమునకు మూడవ పరిణామము 3:22లో కనిపిస్తుంది. ఆది. 3:22-23లోని మాటలను చూడండి:

> అప్పుడు దేవుడైన యెహోవా ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడాయెను. కాబట్టి అతడు ఒకవేళ తన చెయ్యి చాచి జీవ వృక్షఫలమును కూడ తీసికొని తిని నిరంతరము జీవించునేమో అని ... తోటలో నుండి అతని పంపివేసెను (ఆది. 3:22-23).

జీవవృక్షము మానవాళిని "నిత్యము జీవించునట్లు" చేయగలదని ఈ లేఖన భాగము స్పష్టము చేస్తుంది. ఇది బాధ మరియు మరణమను సమస్యకు అంతిమ జవాబుగా ఉన్నది. అయినను, ఆ సమయమందు ఆదాము హవ్వలు దానిని తినాలని దేవుడు కోరలేదు. తోట నుండి దానిలోని జీవ వృక్షము నుండి వారు బహిష్కరించబడ్డారు. మానవాళి జీవ వృక్షమును చేరుట నిత్యము నిషేధించబడలేదు అని మనము జ్ఞాపకముంచుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. దేవునికి నమ్మకస్తులుగా ఉన్నవారు తుదకు ఈ వృక్ష ఫలమును తింటారని మిగిలిన లేఖనము అంతా స్పష్టము చేస్తుంది. ప్రకటన 2:7లో జీవ వృక్షమును గూర్చి అపొస్తలుడైన యోహాను ఏమి సెలవిచ్చుచున్నాడో వినండి:

> జయించువానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును (ప్రకటన 2:7).

ఇక్కడ యోహాను క్రీస్తు భూమి మీదికి తిరిగివచ్చు అంత్య దినమును గూర్చి మాట్లాడుతున్నాడు. అయినను, మోషే ఇశ్రాయేలుకు ఈ వృక్షమును గూర్చి ఎందుకు వ్రాశాడో అతని మాటలు వివరిస్తాయి. ఆదాము హవ్వలు పాపము చేసినప్పుడు, దేవుడు జీవవృక్షమునకు పోవు మార్గమును మూసివేశాడు, కాని మోషే దినమున, వారు కనాను దేశమునకు తిరిగివచ్చుచుండగా ఇశ్రాయేలు కనీసం జీవిత ఆశీర్వాదము యొక్క రుచిని పొందుకొనుటకు దేవుడు ఒక మార్గమును తెరచుచున్నాడు. ద్వితీ. 30:19-20లో మోషే దీనిని వివరించుచున్న విధానమును వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుటను ఉంచి, భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచుచున్నాను. నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ఆయన ప్రమాణము చేసిన దేశములో మీరు నివసించునట్లు యెహోవాయే నీ ప్రాణమునకును నీ దీర్ఘాయుష్షుకును మూలమైయున్నాడు. కాబట్టి నీవును నీ సంతానమును బ్రదుకుచు, నీ ప్రాణమునకు మూలమైన నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి (ద్వితీ. 30:19-20).

ఇశ్రాయేలీయులు దేవునికి నమ్మకస్తులుగా ఉంటే కనాను దేశములో దీర్ఘాయుష్షును ఆనందమును పొందుకునే అవకాశమును వారు కలిగియుంటారు. ఆదాము హవ్వలు జీవ వృక్ష ప్రవేశమును కోల్పోయినట్లే, మోషే దినములలో, అక్కడ ఉన్న జీవ ఆశీర్వాదము యొక్క ముందు రుచిని పొందుకునే అవకాశమును దేవుడు ఇశ్రాయేలుకు ఇచ్చుచుండెను. ఈ జీవన అనుభవము క్రీస్తు తిరిగివచ్చినప్పుడు మనము సంపూర్ణముగా పొందు నిత్య జీవితము వంటిది కాదు. అయినను, క్రీస్తులో మనము పొందబోవు దానికి ఇది ఒక స్వల్ప ముందు రుచిగా ఉన్నది. వాగ్దాన దేశములో దీర్ఘాయువు అను ఆశీర్వాదమును పొందుకునే అవకాశమును మోషే ఇశ్రాయేలుకు ప్రతిపాదించాడు.

ఏదెను తోటలో ఆదాము హవ్వల వృత్తాంతము లోకములో పాపము యొక్క ఆరంభమును గూర్చిన కథనము మాత్రమే కాదని మనము చూశాము. ఏదెను మరియు కనానుకు మధ్య అనుబంధములను తెలుపుట ద్వారా, మోషే ఇశ్రాయేలీయ పాఠకులకు తమ జీవితములను గూర్చి కూడా బోధించాడు. వారి కొరకు వాగ్దాన దేశము ఎంత అద్భుతముగా ఉండబోతుందో వారు నేర్చుకున్నారు.

ఆదికాండము 2-3 యొక్క సాహిత్య నిర్మాణము మరియు వాస్తవిక అర్థమును మనము చూశాము కాబట్టి, మూడవ ప్రశ్నను అడుగుటకు మనము సిద్ధముగా ఉన్నాము. ఈ వాక్య భాగమును నేడు ఏ విధముగా అనువర్తించమని క్రొత్త నిబంధన మనకు బోధిస్తుంది?

## ఆధునిక అనువర్తన

ఆదాము హవ్వలు చేసిన తప్పిదములను విసర్జించి కనానులోనికి ప్రవేశించుట ద్వారా పరదైసులోనికి తిరిగివెళ్లమని తన ఇశ్రాయేలీయ పాఠకులను ప్రోత్సహించుటకు మోషే ఈ లేఖన భాగమును వ్రాశాడని స్పష్టమయ్యింది. అయితే ఇశ్రాయేలుకు ఇవ్వబడిన ఈ హెచ్చరికలు నేడు మనకు ఎలా ఉపయోగపడతాయి? సులభంగా చెబితే, పరదైసులో నివసించు రక్షణను మరలా పొందుకొనుటకు ఆదాము యొక్క అడుగులను కనుగొని వాటిని తల్లకిందులు చేయునట్లు ఇశ్రాయేలును ప్రోత్సహించుటకు మోషే తోటలో పాపమును గూర్చిన వృత్తాంతమును ఉపయోగించినట్లే, క్రీస్తులో రక్షణ కూడా పరదైసులోనికి తిరిగివెళ్లుటయే అని క్రొత్త నిబంధన రచయితలు బోధించారు. క్రీస్తు రాజ్యము యొక్క



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మూడు దశల మీద దృష్టిపెట్టుట ద్వారా క్రీస్తుకు అనుబంధములో క్రొత్త నిబంధన ఆదికాండము 2-3 అధ్యాయములను ఉపయోగించిన విధానమును చూద్దాము. క్రీస్తు యొక్క మొదటి రాకడలో రాజ్యము యొక్క ఆరంభమునకు ఈ వాక్యభాగము ఏ విధముగా అన్వయించబడుతుందో చూచుచు మనము ఆరంభిద్దాము, తరువాత దేవుని రాజ్యము యొక్క కొనసాగింపులో నేడు అది మన జీవితాలతో ఎలా మాట్లాడుతుందో చూద్దాము. చివరిగా, రెండవ రాకడలో క్రీస్తు రాజ్యము యొక్క నెరవేర్పును గూర్చి మాట్లాడునప్పుడు క్రొత్త నిబంధన ఈ వాక్య భాగమును ఉపయోగిస్తుంది అని మనము చూద్దాము. రాజ్యము యొక్క ఆరంభమును మొదట చూద్దాము.

## ఆరంభము

లోకములోనికి క్రీస్తు తెచ్చు రక్షణను గూర్చి క్రొత్త నిబంధన ఒక విధముగా ఆయన యొక్క భూలోక పరిచర్య దృష్ట్యా మాట్లాడుతుంది. రాజ్యము యొక్క ఆరంభములో ఏదెను తోటలో ఆదాము హవ్వలు చేసినదానిని క్రీస్తు కనుగొని తల్లకిందులు చేశాడు. ఆయన భూలోక పరిచర్యలో, ఆదాము హవ్వలు విఫలమైన చోట క్రీస్తు దేవుని ఆజ్ఞలను నెరవేర్చాడు. మొదటిగా ఈ అంశము పౌలు పత్రికలలో ఎలా కనిపిస్తుంది, మరియు రెండవదిగా మత్తయి సువార్తలో ఇది ఎలా కనిపిస్తుందో చూచుట ద్వారా క్రొత్త నిబంధన బోధన యొక్క ఈ అంశమును మనము పరిశీలన చేద్దాము. పౌలు యొక్క దృక్పథముతో ఆరంభిద్దాము.

### పౌలు

రోమా 5:14లో పౌలు తన అభిప్రాయమును క్లుప్తంగా క్రోడీకరించాడు. అక్కడ అతడు ఇలా వ్రాశాడు:

> అయినను ఆదాముచేసిన అతిక్రమమును బోలి పాపము చేయని వారిమీదకూడ, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను; ఆదాము రాబోవువానికి గురుతై యుండెను (రోమా. 5:14).

ఆదాము రాబోవువానికి గురుతుగా ఉన్నాడని పౌలు చెప్పిన మాటను గమనించండి. “రాబోవువాడు” క్రీస్తు అని రోమా పత్రిక 5వ అధ్యాయములోని మిగిలిన భాగం స్పష్టము చేస్తుంది. రోమా. 5:18-19లో పౌలు ఈ అంశమును క్రోడీకరించిన విధానమును వినండి:

> కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే ఒక్క పుణ్య కార్యమువలన కృపాదానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు (రోమా. 5:18-19).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇక్కడ పౌలు దీనిని ఎలా చెప్పాడో గమనించండి: ఆదాము చేసిన ఒక్క అపరాధము మనుష్యులందరి శిక్షావిధికి కారణమాయెను, కాని క్రీస్తు చేసిన ఒక్క నీతి కార్యము అనేకులను నీతిమంతులనుగా చేసెను. ఇలా ఎందుకు జరిగింది? ఎందుకంటే ఆదాము అను ఒక్క పురుషుని అవిధేయత మనలను పాపులను చేసింది. కాని క్రీస్తు అను ఒక్క పురుషుని యొక్క విధేయత మనలను నీతిమంతులుగా చేసింది. ఈ బోధ అనేకమంది క్రైస్తవులకు సుపరిచితమే. ఆదికాండము 2-3లో మోషే బోధించినట్లు, ఆదాము ఒక్క పురుషుడే, కాని అతని క్రియలు అతనితో గుర్తించబడిన వారందరి మీదికి పరిణామాలను కొని తెచ్చాయి. ఆదాము చేసిన పాపము మానవాళి అంతటి మీదికి మరణమును కొనితెచ్చింది ఎందుకంటే అతడు దేవుని ఎదుట మన నిబంధనా ప్రతినిధిగా ఉన్నాడు. ఆదాము చేసిన పాపము కారణంగా, మనమంతా దేవుని ఆశీర్వాదమను పరదైసు వెలుపల, మరణమను శాపములో జన్మించాము. అయితే అదే సమయములో, క్రీస్తు కూడా తనయందు విశ్వాసముంచు వారందరి కొరకు నిబంధనా ప్రతినిధిగా ఉన్నాడని క్రొత్త నిబంధన బోధిస్తుంది. అయితే ఆదాము యొక్క అవిధేయతకు భిన్నముగా దేవుని పట్ల క్రీస్తు చూపిన విధేయత ఆయనలో ఉన్న ప్రతి ఒక్కరికి నీతిని జీవమును తెస్తుంది. ఆదాము పాపమును గూర్చిన వృత్తాంతమును మన జీవితములకు అనువర్తించుకొనుటను గూర్చి ఈ బోధన నుండి మనము ఒక ప్రాముఖ్యమైన విషయమును నేర్చుకుంటాము. పోగొట్టుకున్న పరదైసును మరలా పొందుకొనుటకు ఏకైక మార్గము క్రీస్తు యొక్క నీతిగల విధేయత మాత్రమే. దేవుని ఎదుట మన సొంత యోగ్యతలతో నిలువబడు వ్యక్తులుగా మనము రక్షణ పరదైసులోనికి చేరలేము. మన కంటే ముందు పరదైసులోనికి చేరుటకు ఒక పరిపూర్ణమైన ప్రతినిధి మనకు కావాలి, మరియు క్రీస్తు ఆ ప్రతినిధి. క్రీస్తు తండ్రికి సంపూర్ణముగా విధేయుడయ్యాడు కాబట్టి దేవుని సన్నిధిలో మనము నిత్య జీవమను రక్షణను పొందుకుంటాము. తన భూలోక పరిచర్యలో, పరదైసులోనికి ప్రవేశించు హక్కును యేసు సంపాదించుకున్నాడు, మరియు ఆయనయందు విశ్వాసముంచువారు మాత్రమే ఆయనతో కూడా ప్రవేశించగలరు.

ఆదాము మరియు క్రీస్తు మధ్య పౌలు చూపిన అనుబంధము క్రొత్త నిబంధనలోని ఇతర రచయితలు కూడా చూపారు. మత్తయి సువార్తలో ఈ అంశము ఏ విధంగా కనిపిస్తుందో చూద్దాము.

## మత్తయి

మత్తయి 4:1-11లో (దీనికి సమాంతర వాక్య భాగమును లూకా 4:1-13లో చూడవచ్చు) క్రీస్తు యొక్క శోధనను గూర్చి తాను వ్రాసిన కథనములో క్రీస్తు ఆదాము పాపమును తిరిగి కనుగొని తల్లకిందులు చేసిన విధానమును గూర్చి మత్తయి విశేషముగా ప్రస్తావించాడు. అనేక విధాలుగా, క్రీస్తు శోధనను గూర్చిన వృత్తాంతము తోటలో ఆదాము హవ్వల అనుభవమునకు, ఆదాము హవ్వలను గూర్చి వ్రాయుచుండగా మోషే ఇశ్రాయేలీయుల ఎదుట ఉంచిన సవాలుకు సమాంతరములను కలిగియుంది. మొదటి స్థానములో, క్రీస్తు శోధనను అనుభవించిన స్థలము ఇశ్రాయేలీయులు మోషేను అనుసరించుచుండగా ఇశ్రాయేలు ఉండిన స్థలముతో అనుబంధము కలిగియున్నది. మత్తయి 4:1 ప్రకారం, దేవుడు ఇశ్రాయేలును అరణ్యములోనికి నడిపించిన విధముగానే యేసు ఆత్మ ద్వారా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అరణ్యములోనికి కొనిపోబడ్డాడు. ఇశ్రాయేలు యొక్క విధేయతను దేవుడు అరణ్యములో పరీక్షించాడు, మరియు క్రీస్తు కూడా అరణ్యములో పరీక్షించబడ్డాడు.

రెండవదిగా, అరణ్యములో యేసు గడిపిన సమయము ఇశ్రాయేలు యొక్క అనుభవమునకు సమాంతరత కలిగియున్నది. ఇశ్రాయేలు నలుబది సంవత్సరములు అరణ్యములో ఉన్న విధముగానే, మత్తయి 4:2 ప్రకారం, క్రీస్తు కూడా అరణ్యములో నలుబది దినములు ఉండెను.

మూడవదిగా, క్రీస్తు అనుభవించిన శోధనలో ఆకలి ఒక ప్రాముఖ్యమైన లక్షణముగా ఉన్నది. మత్తయి 4:3లో రాయిని రొట్టెగా మార్చమని సాతాను క్రీస్తును శోధించాడు. క్రీస్తు శోధనలోని ఈ కోణము అరణ్యములో నీరు మరియు ఆహారము కొరకు ఇశ్రాయేలు ఎదుర్కొనిన శోధనను పోలియున్నది.

నాల్గవదిగా, తాను లేఖనములను ఉపయోగించిన విధానముల ద్వారా యేసు స్వయంగా తన అనుభవమును అరణ్యములో ఇశ్రాయేలు యొక్క శోధనతో అనుసంధానపరచాడు. మత్తయి 4:4లో యేసు ద్వితీ. 8:3ను ఉల్లేఖించాడు. మత్తయి 4:7లో ఆయన ద్వితీ. 6:16ను ఉల్లేఖించాడు, మరియు మత్తయి 4:10లో ద్వితీ. 6:13ను సూచించాడు. ఈ పాత నిబంధన లేఖన భాగములు అరణ్యములో ఇశ్రాయేలు యొక్క పరీక్షను మోషే వివరించిన ద్వితీయోపదేశకాండములోని భాగముల నుండి ఉపయోగించబడినవి. ఈ లేఖన భాగములను ఉల్లేఖించుట ద్వారా, యేసు సూటిగా తన శోధన అనుభవమును ఇశ్రాయేలు దేశము యొక్క పరీక్షతో అనుసంధానపరచాడు. కాబట్టి యేసు శోధనను గూర్చి మత్తయ ఇచ్చిన కథనము ఆదికాండము 2-3 ద్వారా మోషే ఇశ్రాయేలుకు ఇచ్చిన వాస్తవిక సందేశమునకు అనుబంధము కలిగియున్నది. తన క్రియాశీల విధేయత ద్వారా, ఆదాము మరియు ఇశ్రాయేలు ఇరువురు విఫలమైన చోట యేసు సఫలీకృతుడయ్యాడు. క్రీస్తు దేవుని ఆజ్ఞలకు నమ్మకస్తుడయ్యాడు. ఇందుమూలముగానే లూకా 23:43లో కనిపించు ఆ సుపరిచితమైన మాటలను యేసు చెప్పాడు. కనాను అను పరదైసులోనికి ప్రవేశించుటకు ఇశ్రాయేలు అరణ్యములో శోధనలను ఎదుర్కొన్న విధముగానే, లూకా 23:43లో సిలువ మీద యేసు మారుమనస్సు పొందిన దొంగతో ఇలా సెలవిచ్చాడు:

> అందుకాయన వానితో నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను (లూకా 23:43).

తాను చూపిన నీతికి క్రీస్తు పొందిన ప్రతిఫలము పరదైసులో నిత్య జీవము.

కాబట్టి ఆదాము హవ్వల శోధనను, అరణ్యములో ఇశ్రాయేలు యొక్క పరీక్షను కూడా క్రొత్త నిబంధన క్రీస్తు యొక్క భూలోక పరిచర్యలో రాజ్యము యొక్క ఆరంభముతో అనుసంధానపరుస్తుంది అని మనము చూశాము. మొదటి ఆదాము విఫలమైన చోట విజయము పొందిన కడపటి ఆదాము క్రీస్తు. అంతేగాక, ఇశ్రాయేలు యొక్క వైఫల్యమును తల్లకిందులు చేస్తూ క్రీస్తు అరణ్యములో శోధనను జయించాడు. మరియు ఈ కారణము చేత, ఆయన నిత్య పరదైసులోనికి ప్రవేశించాడు.

తోటలో ఆదాము హవ్వలను గూర్చి మోషే ఇచ్చిన కథనమును క్రొత్త నిబంధన క్రీస్తు యొక్క మొదటి రాకడతో ఎలా అనుబంధపరుస్తుందో మనము చూశాము కాబట్టి, మన రెండవ విషయమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చూద్దాము: క్రొత్త నిబంధన ఈ నియమాలను రాజ్యము యొక్క కొనసాగింపునకు, అనగా మనము జీవించుచున్న ఈ సమయమునకు ఏ విధంగా అన్వయిస్తుంది?

## కొనసాగింపు

క్రొత్త నిబంధనలోని అనేక వాక్య భాగములు ఈ విషయములో ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. కాని మనము రెంటిని మాత్రమే చూద్దాము: మొదట, ఆదికాండములోని ఈ అధ్యాయముల మీద పౌలు యొక్క దృష్టి, మరియు రెండవది, ఈ విషయములను గూర్చి యాకోబు వ్రాసిన విధానము.

### పౌలు

మొదటిగా 2 కొరింథీ. 11:3లో పౌలు యొక్క మాటలను చూద్దాము:

> సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను (2 కొరింథీ. 11:3).

పౌలు ఈ అధ్యాయములో కొనసాగుచుండగా, కొరింథీయులు వేరొక సువార్త వైపుకు తిరుగుతారేమోనని తాను భయపడుచున్నట్లు అతడు వివరించాడు. అత్యంత ఘోరమైన స్వామిద్రోహమును — క్రీస్తు యొక్క నిజమైన సువార్త నుండి వెనుదిరుగుట — గూర్చి హెచ్చరించుటకు పౌలు హవ్వ యొక్క అభావార్థక ఉదాహరణను ప్రస్తావించాడు. వాగ్దాన దేశము వైపుకు నమ్మకముగా వెళ్లునట్లు ఇశ్రాయేలును హెచ్చరించుటకు మోషే హవ్వ యొక్క శోధన వృత్తాంతమును ఉపయోగించినట్లే, క్రీస్తును అనుసరించువారు కలిగియుండవలసిన కనీస స్వామిభక్తిని గూర్చి తన దినములలోని విశ్వాసులను హెచ్చరించుటకు పౌలు ఈ వృత్తాంతమును ఉపయోగించాడు. రాజ్యము యొక్క కొనసాగింపులో, దృశ్యమైన సంఘములోని అనేకమంది సువార్త యొక్క ముఖ్య సత్యముల నుండి దారిమళ్ళు అపాయము ఎదుర్కొంటారు. సంఘము ఇట్టి మతభ్రష్టత్వము నుండి భద్రపరచబడాలి ఎందుకంటే దీని యొక్క పరిణామాలు ఆదాము హవ్వలు ఎదుర్కొన్న పరిణామాలనే పోలియుంటాయి.

### యాకోబు

క్రైస్తవ జీవితములో శోధనలు మరియు పరీక్షలను గూర్చి వివరించునప్పుడు యాకోబు కూడా పౌలు వంటి అభిప్రాయమునే వెల్లడిచేశాడు. యాకోబు 1:12-15లో మనము ఈ మాటలను చదువుతాము:

> శోధన సహించువాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును ... ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులుకొల్పబడిన వాడై శోధింపబడును.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును (యాకోబు 1:12-15).

యాకోబు ఆదికాండము 2-3ను ప్రస్తావించాడని స్పష్టముగా ఉంది. 1:14లో పాపమునకు మూలము మానవుని యొక్క "దురాశ" అని అతడు తెలియపరచాడు, మరియు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలము కొరకు హవ్వ కలిగియుండిన ఆశ ఆమె పాపము చేయునట్లు పురికొల్పింది. రెండవదిగా, శోధనను సహించువాడు "జీవ కిరీటమును పొందుతాడు" అని యాకోబు వివరించాడు. భిన్నముగా పాపము "మరణమును కనును" అని చెబుతున్నాడు. ఇక్కడ జీవ మరణములకు మధ్య ఉన్న వ్యత్యాసము ఆదాము హవ్వల వృత్తాంతములో జీవ మరణముల మధ్య ఉన్న వ్యత్యాసమును పోలియున్నది. అరణ్యములో శోధనలు ఎదురైనప్పుడు ఆదాము హవ్వల శోధనను ప్రస్తావిస్తూ మోషే నమ్మకముగా ఉండునట్లు ఇశ్రాయేలును ప్రోత్సహించినట్లే, రాజ్యము యొక్క కొనసాగింపులో ఎదుర్కొను శోధనల మధ్య నమ్మకముగా ఉండమని పౌలు యాకోబులు మనలను ప్రోత్సహించుచున్నారు. క్రైస్తవ జీవితములో పరీక్షలు మన నిజమైన స్వభావమును బయలుపరుస్తాయి మరియు మనలను నిత్య జీవము కొరకు సిద్ధపరుస్తాయి. దేవుని కృప ద్వారా, క్రీస్తుకు నమ్మకముగా ఉండుటకు మనము చేయగలిగినదంతా చేయాలి, తద్వారా పరదైసులో నిత్య జీవమను బహుమానమును మనము పొందుకుంటాము.

తోటలో ఆదాము హవ్వల వృత్తాంతమును క్రొత్త నిబంధన రాజ్యము యొక్క ఆరంభము మరియు కొనసాగింపుకు ఏ విధంగా అన్వయిస్తుందో చూశాము కాబట్టి, ఇప్పుడు మన ధ్యాసను అంతిమ దశయైన, రెండవ రాకడలో క్రీస్తులో రక్షణ యొక్క నెరవేర్పు వైపుకు మళ్ళించాలి.

## సమాప్తి

ఈ అంశము కూడా క్రొత్త నిబంధనలో అనేక చోట్ల కనిపిస్తుంది, కాని మనము రెండు వాక్య భాగములు మాత్రమే చూద్దాము: రోమా పత్రికలో ఒకటి మరియు ప్రకటన గ్రంథములో మరొకటి.

### రోమా పత్రిక

మొదటిగా, తాను వారికి వ్రాసిన పత్రిక యొక్క ముగింపులో పౌలు రోమా పట్టణములో ఉన్న విశ్వాసులకు నిరీక్షణను ఇచ్చిన విధానమును వినండి: రోమా. 16:20లో అతడు ఈ మాటలను వ్రాశాడు:

> సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక (రోమా. 16:20).

ఈ మాటలలో, క్రీస్తు యొక్క రెండవ రాకడలో వారు కలిగియున్న గొప్ప నిరీక్షణను గూర్చి రోమా పట్టణ క్రైస్తవులకు పౌలు జ్ఞాపకం చేశాడు. కాని ఆదికాండము 3లో ఉన్న రక్షణ వాగ్దానమును ప్రస్తావిస్తూ అతడు ఈ విధంగా చేశాడు. ఈ పాఠంలో ఇంతకు ముందు మనము చూసినట్లు, ఆదికాండము 3:15లో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఒక దినమున హవ్వ సంతతి, అనగా మానవ జాతి, సర్పము యొక్క సంతతి తలను చితకత్రొక్కుతుంది అని దేవుడు సెలవిచ్చాడు. ఈ లేఖన భాగములో, క్రీస్తు తిరిగివచ్చునప్పుడు సాతాను క్రైస్తవుల యొక్క కాళ్ళక్రింద చితకత్రొక్కబడతాడని పౌలు తెలిపాడు. క్రీస్తు స్వయంగా సాతానును మరియు మన బలమైన శత్రువైన మరణమును నాశనం చేస్తాడు. తరువాత మనము క్రీస్తుతో కలసి విజయములోను మహిమలోను పరిపాలిస్తాము.

## ప్రకటన

క్రొత్త నిబంధనలో ఆదికాండము 2-3 యొక్క అంశములు రాజ్యము యొక్క సమాప్తితో అనుసంధానపరచబడిన మరియొక స్థలము ప్రకటన గ్రంథము. ఈ పుస్తకములో జీవవృక్షమును గూర్చి యోహాను అనేకసార్లు ప్రస్తావించాడు. ప్రకటన 2:7లో యోహాను దీనిని గూర్చి వ్రాసిన విధానమును వినండి:

> చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక. జయించు వానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్షఫలములు భుజింపనిత్తును (ప్రకటన 2:7).

ఆదికాండము 3కు ఇవ్వబడిన ఆపాదన ఇక్కడ స్పష్టముగా ఉంది. వారు జీవవృక్ష ఫలమును తినకుండా ఉండడానికే ఆదాము హవ్వలు ఏదెను తోటలో నుండి బహిష్కరించబడ్డారు. అయినను, క్రీస్తు తిరిగివచ్చునప్పుడు, తన ప్రజలకు దేవుడు జీవవృక్ష ఫలములను తినే అవకాశమును ఇస్తాడు. ఈ వృక్షము ఎక్కడ ఉన్నదో కూడా ఒకసారి గమనించండి. “దేవుని పరదైసులో” అని యోహాను చాలా స్పష్టముగా చెబుతున్నాడు. కనానులో దీర్ఘాయువు ఉన్నది కాబట్టి మోషే ఇశ్రాయేలును దానిలోనికి ప్రవేశించమని పిలచినట్లే, క్రైస్తవులకు మరి గొప్పదైన, మరింత సంపూర్ణంగా పునరుద్ధరించబడిన పరదైసులోనికి ప్రవేశించు నిరీక్షణ ఇవ్వబడింది.

మూడవ స్థానములో, ఆ వృక్షము నుండి భుజించువారి యొక్క గుర్తింపు విషయములో కూడా మనము ఆదికాండముతో మరొక అనుబంధమును చూస్తాము. “జయించువానికి” ఆ హక్కు ఇవ్వబడుతుంది అని యోహాను చెబుతున్నాడు. దేవునికి నమ్మకస్తులుగా ఉండునట్లు ఇశ్రాయేలును ప్రోత్సహించుటకు మోషే జీవవృక్షమును గూర్చి మాట్లాడినట్లే, నమ్మకముగా ఉండి పాపమును జయించినవాడు మాత్రమే జీవవృక్ష ఫలమును భుజిస్తాడని యోహాను వివరించాడు.

చివరిగా, మనము ప్రకటన 22:1-2ను చూడాలి. యోహాను ఒక నూతన లోకము కొరకు ఎదురు చూచుచుండగా, అతడు చూసినది ఇదే:

> మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనమునొద్దనుండి ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను; అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ

వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును (ప్రకటన 22:1-2).

క్రొత్త నిబంధన యొక్క దృక్కోణము చాలా స్పష్టముగా ఉంది. క్రీస్తు తన రాజ్యము యొక్క నెరవేర్పులో తిరిగివచ్చినప్పుడు, క్రీస్తును నమ్మినవారు ఏదెనులోని పరదైసులోనికి ప్రవేశిస్తారు. సాతాను మన కాళ్ళ క్రింద త్రొక్కబడును మరియు మనము జీవవృక్ష ఫలమును భుజించి దేవుని యొక్క నూతన సృష్టిలో నిత్యము నివాసముంటాము.

## ముగింపు

ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమి వైపుకు ప్రయాణించుచుండగా వారికి సహాయము చేయుటకు మోషే ఆదాము హవ్వలను గూర్చి వ్రాశాడని ఈ పాఠములో మనము చూశాము. ఏదెను తోటలోని సన్నివేశములను కనుగొని తల్లకిందులు చేయమని అతడు దేశమునకు పిలుపునిచ్చాడు. అనేక విధాలుగా, ఈ వాక్యభాగములోని సందేశము నేటి కాలములో నివసిస్తున్న మనకు కూడా పోలికలు కలిగియున్నది. వాగ్దాన దేశము వైపుకు ప్రయాణము చేయమని మోషే ఇశ్రాయేలుకు ఇచ్చిన పిలుపును విని, మనము ఆదాము హవ్వల అడుగులను కనుగొని వాటిని ఎలా తల్లకిందులు చేయాలో చూడవచ్చు. క్రీస్తును నమ్మి ఆయనకు నమ్మకస్తులుగా ఉండుట ద్వారా, పోగొట్టుకొని తిరిగిపొందుకున్న పరదైసు యొక్క రక్షణను మనము కనుగొనవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.